దెన్ను ప్రసిద్ధియుణ్డాగియిరుక్కిన్ఱతు, ఖ్యాతియిన్ పుత్రిలే పిఱన్ద
దెన్ను పీర్ శొన్నార్, ఇన్ద ఉత్పత్తి ఎన్బదెన్ను కేట్టుక్కిఱతుక్కు ఉత్తరమ్
శొన్న శ్లోకమిదె ఇతు.

ఇవర్ ప్రశ్నమ్ పణ్ణినతుక్కునిై వెన్నెన్నిల్? ఒరువనుక్కు
ప్పలవిశ త్తిల్ ఉత్పత్తిపుడాదెన్ను నినైత్తుక్కేట్టాలెన్న వొణ్ణాతే, కాల
భేదత్తాలే కూడుమైయాలుమ్, జ్ఞానాధికరాయిరుక్కుమవర్కిరుక్కు
ఒరుకాలత్తిలే కూడుమైయాలుమ్. కూడుమెన్ను ఇవనతియానెన్న
వొణ్ణాతే, దక్షర్ బ్రహ్మవిన్ దైయ శరీరత్తిలే నిన్రుమ్ పిఱన్దాన్,
అజ్జున్ద త్తిల్ నిన్రుమ్ పిఱన్దాన్, ఎన్ఱిరణ్డి త్తిలే పిఱవిశొల్లుక్కేట్టానారు
వనుక్కు ఇరణ్డిడ త్తిల్ యగవత్ కూడుమో వెన్ను కేట్క, (3) "విద్వాన
త్ర సముహ్యతి" ఎన్ను - ఇవ్వర్థత్తిల్ విద్వాన్ మోహిక్కుమో
జ్ఞానాధికర్క్కు కూడాదెన్ఱు సొన్నశొల్లుక్కేట్టవనాయిరాతే. ఇవన్
ఎనైనినైత్తుక్కేట్టాన్నిల్ నిశ్చయముమాయ్, నిఖిలజగజ్జననియు
మాయ్, భగవానోడునిరపాయభూతయుమాయిరుక్కిఱ ఇవళుక్కు
వివిధోత్పత్తి శొల్లానిన్ఱతు. ఉత్పత్తియణ్డాతిల్ నిత్యత్వాదికళోడు

(౧) వి-పు-౧-౮-౧౪. (౨) వి-పు-౧-౮-౧౬. (3)

ఇంతకుముందు **"దేవౌ ధాతృ విధాతారౌ భృగోః రమా యతః, శ్రియం చ దేవదేవస్య పత్నీ నారాయణస్య యా"** అని గురుపత్ని అయిన ఖ్యాతి ధాత, విధాత అని ఇద్దరు దేవతలను, నారాయణుని పత్ని అయిన లక్ష్మిని పొందింది - అని శ్రీ పరాశర భగవానుడు చెప్పగా విన్న మైత్రేయుడు, **"క్షీరోదాత్ శ్రీః సముదత్పన్నా శ్రూయతేమృతమంథనే, భృగోః ఖ్యాత్యాః సముత్పన్నేత్యేతదాహ కథం భవాన్"** అని అమృత మథనకాలంలో పాలసముద్రం నుండి ఈమె పుట్టిందని ప్రసిద్ధి ఉన్నది కదా! మరి, మీరు ఈమె ఖ్యాతి కడుపున పుట్టింది - అని అంటున్నారు. ఇది ఏ విధంగా జరిగింది? అని అడిగితే, దానికి సమాధానంగా పరాశర మహర్షి పలికిన శ్లోకం ఇది.

ఇతడు ప్రశ్న చేయడంలో ఏమి అభిప్రాయం? అని అంటే, ఒకనికి పలుచోట్ల జన్మ సాధ్యం కాదు - అని భావించి ఈ విధంగా అడిగాడు - అని చెప్పడానికి వీలు లేదు కదా! కాలభేదంచేత ఆ విధంగా ఒకనికి పలుచోట్ల పుట్టుక సాధ్యం కనుక, జ్ఞానాధికులుగా ఉండేవారికి ఒకే కాలంలో పలుచోట్ల జన్మ అసాధ్యం కాదు కనుక, ఇది కుదురుతుంది అనే విషయం మైత్రేయునకు తెలియలేదు - అని అనడానికి లేదుకదా! "దక్షుడు బ్రహ్మ శరీరంనుండి పుట్టాడు" అని, అంగుష్ఠంనుండి పుట్టాడు" అని చెప్పగా విన్న ఒకనికి, ఈ విధంగా దక్షుడు ఒకేసారి రెండుచోట్లనుండి పుట్టే అవకాశం ఉన్నదా? అని ప్రశ్నించగా, **"విద్వాన్ అత్ర న ముహ్యతి"** (ఈ విషయంలో పండితుడు మోహాన్ని పొందుతాడా? జ్ఞానం అధికంగా కలవారికి ఏది సాధ్యం కాదు?) అని చెప్పగా విన్నవాడు గనుక, ఈ విధంగా ఒకే వ్యక్తి పలుచోట్ల జన్మించడానికి వీలు కాదని భావించి ఈ ప్రశ్న మైత్రేయుడు అడిగాడని చెప్పలేము. అయితే మరి ఏమని తలచి ఈ ప్రశ్నను అడిగాడు? అని అంటే, నిత్యయై ఉన్నది, సమస్తలోకాలకు తల్లి, భగవానుని ఏ నాడు విడువనిది అయిన ఈమెకు రకరకాలుగా పుట్టుక చెప్పబడుతున్నదే! జన్మ ఉంటే అది నిత్యత్వానికి విరోధి కదా. ఏ విధంగా అంటే, నిత్య అయిన ఈమెకు అనిత్యత్వానికి హేతువైన జన్మ కలిగే అవకాశం లేదు కనుక, ఏనాడు భగవంతుని విడిచి ఉండని ఈమెకు, భగవంతునితో విడిచి ఉండడం వల్లనే సాధ్యమయ్యే జన్మ ఏ విధంగా సాధ్యమవుతుందని తలచి ఈవిధంగా మైత్రేయుడు "లక్ష్మికి ఈ విధంగా పలు చోట్ల జన్మ సంభవించడం ఏ విధంగా జరుగుతుంది?" - అని అడిగాడు అని భావించాలి.



తత్వసఙ్గ్రహే, క్రియాది విగ్రహావ్యాప్తి సమర్థనమ్. ౧౫౫

విరోధిక్కుమ్. ఎజ్జనేయెన్నిల్, నిత్యైయాయిరుక్కిఱ ఇవళుక్కు అనిత్యత్వాదిహేతువానజన్మమ్ అనుపపన్నమాగైయాలుమ్, నిరపాయ భూతైయాయిరుక్కిఱ అవళుక్కు విశ్లేషగర్భమానజన్మమ్ అపాయాపాదకమాగైయాలుమెన్ఱు నిత్యత్వ ఇవర్తిప్రత్తి ఎజ్జనేయెన్ఱకేట్టానాక్కడవతు

ఇప్పడియన్ఱాకిల్ ఉత్తరమ్ శొల్లవేణ్డుమే. ఇవన్ ఒన్ఱుక్కేట్టుక్ అవనాన్ఱు శొల్లవేణ్డుమాకైయాలే, కేట్టతుక్కు ఉత్తరమాగవేణ్డుమే, ఆగైయాలే "నిత్యిత్వగుణయుక్తైయాయిరుక్కిఱ ఇవళుక్కు జన్మమ్ విరోధమిన్ఱో" ఎన్ఱుకేట్క, ఇరణ్డుమ్ఈశ్వరనిడత్తిలే శొల్లక్కూడియాగైయాలే యెన్ఱుమిత్తరమ్శొల్లుకిఱతు. (౧) "నిత్యైవైషా - ద్విజోత్తమ" ఎన్ఱు - యాతొరుపడి విష్ణు నిత్యనుమాయ్, నిఖిలజగజ్జనకినుమాయ్, ఇవళోడు నిరపాయభూతనుమాయిరుక్కచ్చెయ్తే, సర్వజగదుద్ధారణమాగ సర్వదేశ సర్వకాల సర్వజాతిగతయాలుమ్ అవ్వోవిగ్రహవిశేషఙ్గళాలే సన్నిహితనాయిరుక్కిఱాన్, అప్పడియేఇవళుమ్ నిత్యైయానూయ్, నిఖిలజగజ్జనని యుమాయ్, నిరపాయభూతైయానూయిరుక్కచ్చెయ్తే అన్దనిరపాయత్వరక్షణార్థమాగ అవనుక్కనుగుణమాన అవ్వోవిగ్రహ విశేషఙ్గళాలే సర్వదా సన్నిహితైయాయిరుక్కుమెన్ఱపడి. ఇవ్వసన్నిధి నిరపాయత్వరక్షణమానపడియెన్నిన్నిల్? నిరపాయత్వమానదు - విశ్లేషితయాతమాత్రమల్లియిలే అవనుళ్ళవిడమెఙ్గుమ్ శాన్నిధ్యమైయాలే అతినుడైయరక్షణార్థమెన్నక్కుమైయిఱ్ఱే.

(౨) "లక్ష్మీర్విష్ణోరియంవాణీ" ఎన్ఱుతొడఙ్గి అధ్యాయశేషమాగుమ్ ఇరువరుడైయ విగ్రహవిశేషఙ్గళాలుమ్ జగద్వ్యాప్తిప్రకారత్తై ఉపపాదిక్కైయాలుమ్, సర్వగతశబ్దత్తుక్కు విగ్రహవ్యాప్తియే అర్థమెన్నక్కుమైయిఱ్ఱే.

(౧) వి-పు-౧-౯-౧౯. (౨) వి-పు-౧-౯-౧౯.

ఈ విధంగా చెప్పకపోతే పరాశర భగవానుడు పలికిన సమాధానం సరిపోదు. మైత్రేయుడు ఒక ప్రశ్నను అడిగితే పరాశర భగవానుడు దానికి కాకుండా వేరొకదానికి సమాధానం పలుకడుకదా! పరాశర భగవానుడు పలికిన సమాధానం మైత్రేయుడు అడిగిన ప్రశ్నకు తగినదిగా కదా ఉంటుంది. అందువల్ల నిత్యత్వం అనే గుణాన్ని కలిగి ఈమెకు జన్మ అనేది నిత్వానికి నిరోధం కదా! అని మైత్రేయుడు ప్రశ్నించగా, "నిత్యత్వం, జన్మ" అనే ఈ రెండు భగవంతునిలో సాధ్యం కావడం గమనించినందువల్ల ఇది సాధ్యం'' అని సమాధానం చెప్పబడింది. **"నిత్యైవైషా...ద్విజోత్తమ"** అని అంటూ "ఏ విధంగా విష్ణువు నిత్యుడై, సమస్త లోకాలకు తండ్రియై, లక్ష్మితో ఏనాడు విశ్లేషం లేనివాడై ఉన్నప్పటికీ, సర్వ జగత్తును రక్షించడంకోసం సర్వ దేశ సర్వకాల సర్వజాతులలో ఆయా రూపవిశేషాలతో అవతరిస్తున్నాడో, ఆ విధంగానే ఈమె కూడా నిత్య, నిఖిలజగత్తుకు తల్లి, భగవంతునితో విశ్లేషంలేనిది అయినా, భగవంతునితో విడిచి ఉండకపోవడం అనే గుణాన్ని కాపాడుకోవడం కోసం భగవంతుని అవతార రూపాలకు తగిన ఆయా రూపాలతో ఎల్లప్పుడు అతనితో పాటు అవతరిస్తున్నది – అని భావం. ఈ సాన్నిహిత్యం, అంటే – ఈ విధంగా విడువకుండా అవతరించడం అనేది తన నిరపాయత్వం, అంటే, భగవంతుని విడచి ఉండకపోవడం అనే గుణానికి రక్షణ అవుతున్నది – అని అనడం ఏవిధంగా తగినది? అని అంటే... నిరపాయత్వం అంటే ఏమి? కేవలం విడిచి ఉండకపోవడమే కాక, అతడు ఉన్న చోట అంతా తాను ఉండడం కనుక, నిరపాయత్వరక్షణకోసం ఈ విధంగా అవతరిస్తున్నది? అని అనడంలో ఏ లోటూ లేదు.

లక్ష్మికి యొక్క విగ్రహవ్యాప్తి:

"అర్థో విష్ణురియం వాణీ" (విష్ణువు అర్థం, ఈమె శబ్దం) అని ఆరంభించి ఆ అధ్యాయంలో మిగిలిన భాగం అంతా ఈ ఇద్దరి అవతార విశేషాలతో వ్యాప్తి ప్రకారం చెప్పబడింది కనుక, ఉదాహృత విష్ణుపురాణ శ్లోకంలోని సర్వగత శబ్దానికి విగ్రహవ్యాప్తి అనే అర్థం అని అనడంలో ఏ లోటు లేదు.



౧౬ తత్త్వనిర్ణయే, శ్రియో విగ్రహవ్యాప్తి సమర్థనమ్.

స్వరూపవ్యాప్తిపైన చొల్లుకిఅతాకిల్ (౧) "దేవతిర్యఙ్నృషు పుంనామా భగవాన్ హరిః, స్త్రీనామ్నీ శ్రీశ్చ విజ్ఞేయా నానయోః విద్యతే పరమ్" ఎన్ను - పుల్లింగవాచ్యమానవై భగవత్స్వరూపమ్; స్త్రీలింగవాచ్యమానవై లక్ష్మీస్వరూపమెన్నుమ్ పిరిత్తుచ్చొల్లకూడాతే; ఇరువర్కుమెల్లా విభక్తిలుమ్ వ్యాప్తిశొల్లవేణ్డుమే, ఆపైయాలే విగ్రహవ్యాప్తిశొల్లుకిఅతెన్నుక్కుపైయిల్లై.

ఇప్పడియే మేలిల్ అధ్యాయఙ్గళిలుమ్ పరక్కచ్చొల్లప్పట్టతు; (౨) "భార్యాదా జగత్స్వామినో దేవదేవోజనార్దనాత్. అవతారంకరోత్యేషా తదా శ్రీస్తత్సహాయినీ। పునశ్చ పద్మా సమ్భూతా హ్యాదిత్యోభూత్యదా హరిః, యదా చ భార్గవో రామః తదాభూద్ధరణీత్వియమ్, రాఘవత్వేభవత్సీతా రుక్మిణీ కృష్ణజన్మని అన్యేషు చావతారేషు విష్ణోరేషానపాయినీ, దేవత్వే దేవదేహేయం మనుష్యత్వే చ మానుషీ విష్ణోర్దేహానురూపాం వై కరోత్యేషాత్మనస్తనుమ్" ఎన్ను - అవతారదశైయిలుమ్ ఎనాల్ అవనోడొక్క అవతారత్తిలుమ్ ఒవ్వొరు విగ్రహత్తై యుడైయళాయ్ కొణ్డు ఎన్ను అవతరిక్కుమెన్నిఱే శొల్లుకిఅతు, ఇక్కూఱిలే (3) "త్వయైతద్విష్ణునాచాంబ జగద్వ్యాప్తం చరాచరమ్" ఎన్ఱ ఉన్నాలుమ్ విష్ణువాలుమ్ జగత్తువ్యాప్తమాయిరుక్కిఱపొళుదిల్ అవనుక్కేఱ్ఱపడి ఎవమాదిరిచనఙ్గళాలుమ్ విగ్రహవ్యాప్తియై చ్చొల్లుకిఅతెన్నుక్కు పైయిల్లై.

(౪) "సౌమ్యాసౌమ్యైర్జగద్రూపైస్త్వయైతత్ దేవి పూరితమ్" ఎన్ఱు-సౌమ్యరూపమాయుమ్ అసౌమ్యరూపమాయుమిరుక్కిఱ ఉన్నుడైయ విగ్రహఙ్గళాలే జగత్తు నిరైయప్పడివిత్తెన్ఱు అన్నప్రకిరణత్తిలే శొల్లుగైయాలే. విగ్రహవ్యాప్తియేశ్వరనుక్కుళ్ళతెన్ఱుళ్ళన్నాలుమ్ అన్నవిగ్రహఙ్గళ్ తోఱుమ్ స్వరూపముణ్డాగిఱపడియే విగ్రహవాన్

(౧) వి-పు-౧-౯-౬౫. (౨) వి-పు-౧-౯-౬౬.
(౩) వి-పు-౧-౯-౬౬. (౪) వి-పు-౯-౧౬౧.

ఆ విధంగా కాకుండా, ఇక్కడ లక్ష్మీదేవికి స్వరూప వ్యాప్తి చెప్పబడుతున్నది అని అంటే **"దేవతిర్యఙ్నృషు పుంనామా భగవాన్ హరిః, స్త్రీనామ్నీ శ్రీశ్చ విజ్ఞేయా నానయోః విద్యతే పరమ్"**, (పుంలింగం చేత చెప్పబడేవి అన్నీ భగవానుని స్వరూపాలు. స్త్రీలింగంచేత చెప్పబడేవి అన్నీ లక్ష్మీస్వరూపాలు) అని విభాగించి చెప్పి ఉండకూడదు కదా. ఇద్దరికీ అన్ని చోట్ల వ్యాప్తిని చెప్పి ఉండాలి కదా. అందువల్ల ఇక్కడ విగ్రహ వ్యాప్తి చెప్పబడింది – అని అనడంలో ఏ లోటూ లేదు.

ఈ విధంగానే మిగిలిన అధ్యాయాలలో కూడా ఇదే ఈ విధంగా చెప్పబడింది. **"యదా జగత్స్వామీ దేవో జనార్దనః, అవతారం కరోత్యేషా తదా శ్రీః తత్సహాయినీ, పునశ్చ పద్మా సంభూతా హ్యాదిత్యోభూత్యదా హరిః, యదా చ భార్గవో రామః తదాభూద్ధరణీత్వియమ్, రాఘవత్వేభవత్సీతా రుక్మిణీ కృష్ణజన్మని అన్యేషు చావతారేషు విష్ణోరేషానపాయినీ, దేవత్వే దేవదేహేయం మనుష్యత్వే చ మానుషీ విష్ణోర్దేహానురూపాం వై కరోత్యేషాత్మనస్తనుమ్"** (లోకాలకు ప్రభువైన దేవదేవుడైన జనార్దనుడు ఎప్పుడెప్పుడు అవతారాలను ఎత్తుతాడో అప్పుడప్పుడు లక్ష్మీదేవి అతనికి సహాయంగా అవతరిస్తుంది. భగవంతుడు సూర్యుడై పుట్టినప్పుడు ఆమె తామర అయినది. ఎప్పుడు భగవానుడు పరశురాముడయ్యాడో, అప్పుడు ఆమె భూమి అయినది. రాముడుగా భగవంతుడు అవతరించినప్పుడు ఈమె సీత అయినది. కృష్ణుని అవతారంలో రుక్మిణి అయినది. ఆ విధంగానే ఈమె విష్ణువును విడవకుండా అతని వెంట ఉండి అవతరిస్తుంది. భగవంతుని దేవరూపంలో దేవరూపాన్ని, మానవ రూపంలో మానవ రూపాన్ని కలిగి ఉంటుంది. విష్ణువు రూపానికి అనుగుణంగా తన రూపాన్ని గ్రహిస్తుంది) అని అవతార దశలో కూడా ఈమె భగవానునకు తగిన, ఇష్టమైన రూపాలతో అవతరిస్తుంది – అని కదా చెప్పబడింది. ఈ విధంగా **"త్వయైతద్విష్ణునా చాంబ! జగద్వ్యాప్తం చరాచరమ్"** అని "నీచేత, విష్ణువుచేత జగత్తు అంతా వ్యాపింపబడింది" అని చెప్పే ఈ వచనాలు విగ్రహవ్యాప్తిని తెలుపుతున్నాయి – అని అనడంలో ఏ కొరతా లేదు.

లక్ష్మికి వ్యాపకత్వం చెప్పుట కుదరదు:

"సౌమ్యాసౌమ్యైః జగద్రూపైః త్వయైతత్ దేవి! పూరితమ్" అని

(సౌమ్యంగాను, అసౌమ్యంగాను ఉండే నీ రూపాలతో జగత్తు అంతా నిండి ఉన్నది) అని ఆ ప్రసంగంలోని చెప్పినందున లక్ష్మీదేవికి విగ్రహవ్యాప్తి మాత్రమే ఇక్కడ చెప్పబడినదని భావించవచ్చు. కాని, ఆ రూపాలలో అంతటా స్వరూపం ఉంటే కదా ఆ విగ్రహం కుదురుతుంది. ఈ విధంగా ఆత్మతో కూడిన శరీరం, ఆత్మ లేకుండా ఉండే శరీరం – ఏ పని అయినా చేయగలగడం, ఏ పనిని చేయలేక పోవడం లోకంలో చూస్తున్నాము. స్వరూపం అణువైతే ప్రతిరూపంలోనూ వ్యాప్తి వీలుకాదు కదా. అందువల్ల మొదట చెప్పినట్టుగా లక్ష్మికి స్వరూపవ్యాప్తి కదా చెప్పబడినట్లయింది – అని అడగవచ్చు.

కాని, ఆ విధంగా చెప్పే అవకాశం లేదు. గొప్ప జ్ఞానం కలిగిన జీవుడైన సౌభరి అనే ముని అనేక శరీరాలను ఎత్తడం మనకు తెలుసు. ఆ శరీరాల్లో అంతటా గుణంద్వారా వ్యాప్తి వీలయింది కనుక, రూపాలలో అంతటా స్వరూప వ్యాప్తి ఉండి తీరాలనే నిర్బంధం లేదు. ఈ విషయంలో **"గుణాద్వాలోకవత్"** అని బ్రహ్మసూత్రకారుడు పలికినట్లుగా గుణంవల్ల కూడా, అంటే, ధర్మభూతజ్ఞానం ద్వారా కూడా వ్యాప్తి సాధ్యమవుతుంది. (సూర్యుడు మొదలైనవారి కాంతివలె) అని బ్రహ్మసూత్రకారులు కూడా అన్నారు కదా. శరీరాత్మభావం అనేది గుణవ్యాప్తివల్ల కదా కుదురుతుంది. జ్ఞాన, ఇచ్చా ప్రయత్నాలు లేకుండా ఆ సంబంధం సంభవించదుకదా. ఆ విధంగా కాకుండా, స్వరూప వ్యాప్తితోనే శరీరాత్మభావాన్ని చెప్పాలని చూస్తే అప్పుడు ఆకాశం మొదలైన వస్తువులకు, జగత్తుకు మధ్య శరీరాత్మభావం చెప్పవలసి వస్తుంది. అందువల్ల, గుణవ్యాప్తి తప్ప వ్యాపకత్వం అనే ధర్మం ఈమెకు లేదు. ఇక ఈశ్వరునకు అది స్వరూపం కనుక చెప్పడం తప్పనిసరి.

లక్ష్మికి ఈశ్వరత్వం చెప్పుట కుదరదు:

ఆ విధంగానే, వైజాత్యహేతువు అయిన ఈశ్వరత్వం అనేది ఏది ఉన్నదో, ఆ ఈశ్వరత్వం లక్ష్మికి లేదు. ఈశ్వరత్వం అంటే, స్వేతరసకలేశ్వరత్వం. అంటే, తనకంటే వేరైనా చేతనాచేతనాలను అన్నిటినీ నిర్వహించగలిగి ఉండడం. ఆ విధంగా కాకుండా, ఏదో ఒక చోట ఈశ్వరుడు అయినంత మాత్రం చేత వైజాత్య హేతువును, అంటే, ఈశ్వరత్వాన్ని చెప్పాలని చూస్తే, అది అందరికీ చెప్పవలసి వస్తుంది. ప్రతీ

తత్వసంగ్రహే, శ్రియశ్చ వ్యాపకత్వ నిరాకరణమ్. ౧౭

హుడువతు, ఇప్పడిక్కు- ఆత్మనంయుక్తివియుక్తిమాన శరీరత్తుక్కు- నవ్యాపారనిర్వ్యాపారత్వంగళ్ కాణానిన్రతిజే, స్వరూపమ్ అణువాయిరుక్కుమాకిల్ విగ్రహంగళ్ తోఱుమ్ వ్యాప్తికూడాతే. ఆకైయాలే పత్నియ స్వరూపవ్యాప్తియే ఫలిత్తతియెన్నిల్?

అప్పడియన్ఱు, సమ్శ్లిషన్న క్షేత్రజ్ఞానాన సౌభరి అనేకశరీరపరిగ్రహమ్ పణ్ణుకిఱ్ఱపోలే అన్యోశరీరంగళ్ తోఱుమ్ గుణద్వారావుమ్ వ్యాప్తికూడుమాకైయాలే, స్వరూపవ్యాప్తియావేణుమెన్గిఱ నిర్బన్ధమిల్లై అప్పడిక్కు (౧) "గుణాద్వా లోకవత్" ఎన్ఱు గుణత్తాలుమ్ వ్యాప్తికూడుమ్, ఆదిత్యాదికళై పోలే యెన్ఱు సూత్రకారరుమ్ శొన్నారిఱే. శరీరాత్మ భావన్దానుణ్డావతు గుణవ్యాప్తియాలే; జ్ఞానేచ్ఛా ప్రయత్నంగళై యొళ్ళియ కూడుమైయాలే. అఱ్ఱనన్రియిలే స్వరూపవ్యాప్తియాలే శరీరాత్మభావమెన్న పార్క్కిల్, అప్పోతు ఆకాశాది వ్యాపకవస్తుక్కళుక్కుమ్ జగత్తుక్కుమ్ శరీరాత్మభావమ్ ప్రసఙ్గిక్కుమే. ఆకైయాలే గుణవ్యాప్తియొళ్ళియ వ్యాపకత్వమాకిఱ ధర్మమ్ ఇవళుక్కిల్లై. ఇని ఈశ్వరనుక్కు స్వరూపమ్ అవర్జనీయతయా అన్వయిక్కిఱతినాల్ తన్నై.

అప్పడియే వైజాత్య హేతువాన ఈశ్వరత్వమ్ యాతొన్ఱు- అన్ద ఈశ్వరత్వమ్ ఇవళుక్కిల్లై. అతావతు- స్వేతరసకలేశ్వరత్వమ్. అఱ్ఱనన్రియిలే ప్రజేశేశ్వరత్వత్తుక్కుమ్ వైజాత్యహేతు కొళ్ళపార్క్కిల్, ఎల్లార్క్కుమ్ ఈశ్వరత్వమేయామ్. ఒరువర్క్కుమ్ ఆ తత్వమిన్ఱిక్కే యొళ్ళియుమ్. ఎఱ్ఱనేయెన్నిల్, శరీరమాత్రత్తుక్కు నిర్వాహకరిన్రియిలే యిరుప్పారొరువరుమిల్లైయిఱే.

ఇవళ్ స్వేతరేశ్వరియానాలోవెన్నిల్, ఒణ్ణాతు. (౨)"ఈశ్వరీంసర్వభూతానామ్" ఎన్గిఱవాక్యమన్ఱో ఈశ్వరత్వత్తుక్కు ప్రమాణమాక వెళు

(౧) బ్రహ్మసూ-౪-౪-౫. (౨) శ్రీసూక్తమ్.



వాడు ఏదో ఒకదానికి ఈశ్వరుడై ఉంటాడు కదా. అందువల్ల ఆత్మతత్వం అనేదే లేకుండా పోతుంది. ఎందుకంటే, కనీసం తన శరీరాన్ని అయినా నిర్వహించలేనివాడు ఈ లోకంలో ఎవరూ ఉండరు కదా.

లక్ష్మి యొక్క ప్రదేశ్వరత్వం:

ఆ విధంగా కాదు. ఈమె స్వేతరేశ్వరి, అంటే, తనకంటే వేరైన అన్నిటికి ఈశ్వరి – అని చెప్పండి అని అంటే, అది కూడా సరికాదు. **"ఈశ్వరీం సర్వభూతానామ్"** అనే వాక్యం కదా ఈమె ఈశ్వరత్వానికి ప్రమాణంగా చెప్పబడుతున్నది. ఈ వాక్యంలో 'భూత'శబ్ద ప్రయోగం ఉన్నందున, ఆ భూతశబ్దానికి అచిత్తుతో కలిసిన జీవుల ఈ విషయంలో ప్రయోగం ఉన్నందున, "భూతస్య జాతః ప్రతి రేక ఆసీత్" (భూతసమూహానికి అంతటికి ఒక్కడే ఈశ్వరుడు ఉన్నాడు) **"ఈశానః సర్వవిద్యానామ్"** (అన్ని విద్యలకు ఈశ్వరుడు), **"ఈశ్వరః సర్వభూతానామ్"** (అన్ని ప్రాణులకు ఈశ్వరుడు) అనే వాక్యాలను గ్రహించి బ్రహ్మరుద్రాదులు ఆయా ప్రదేశాలకు ప్రభువులు అని చెప్పినట్లుగా, ఈ వాక్యంవల్ల కూడా ఈమెను ఆయా చోట్లకు ఈశ్వరి – అనే తెలియాలి. ఆ విధంగా కాకుండా, ఈ భూతశబ్దం సత్తను కలిగిన అన్ని పదార్థాలను తెలుపుతుంది అని అంటే, అప్పుడు కూడా ఈమెకు ప్రదేశేశ్వరత్వమే ఏర్పడుతుంది. ఏ విధంగా అంటే, ఈశ్వరుడు కాకుండా ఉండే మిగిలిన, సత్తను కలిగిన పదార్థాలను ఇక్కడ భూతశబ్దానికి అర్థంగా చెప్పాలి. ఆ విధంగా కాకుండా, ఈశ్వరుని కూడా కలిపి అర్థం చెబితే, ఈశ్వరుడు ఈశ్వరుడే కాకుండా పోతాడు. ఇది అనిష్టమా – అని అంటే, ఆ విధంగా చెప్పరాదు. అది ప్రమాణ విరుద్ధం కదా. **"న తస్యేశే కశ్చన"** (పరమాత్మను మించినవాడు ఎవడు లేడు) అని, **"యస్మాత్ పరం నాపరమస్తి కించిత్"** (పరమాత్మకంటే గొప్పవాడు ఎవడు లేడు) **"మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి"** (నా కంటే గొప్ప వాడు, గొప్పది – ఏది లేదు) అని మొదలైన శ్రుతిస్మృతి వాక్యాలు భగవంతుని తప్ప వేరొకరిని ఈశ్వరుడని చెప్పడం సహించవు గనుక, వ్యోమాతీత పక్షాన్ని నిరసించే న్యాయాలు ఇక్కడ ప్రసక్తి అవుతాయి కనుక, భగవంతునకు ఈమె పత్ని అని చెప్పే ప్రమాణాలు అన్ని వ్యర్థం అవుతాయి గనుక, **"స్వాభావికానవధికాతిశయే-శితృత్వం నారాయణ త్వయి న మృష్యతి వైదిక కః"** అని (స్వాభావికంగా ఉ



తత్వనబ్ధీహే, శ్రీయఃి ప్రదేశేశ్వరత్వ సమర్థనమ్. ౧౯

ముక్కు మివ్వళవాశ్రీయ విజాతీయమెన్ను కాట్టాతు. కాట్టుగూకిల్ చేవేశ్వరాదికిథుక్కుమ్ దేవాదిజాతి భావ్యత్వమ్ ప్రసక్తిక్కుమే. జాశ్య స్తరమెన్ను కాట్టాకిల్ ఈశ్వరనుమ్ ఆ త్తినజాతీయనాకానో వెన్నిల్? వైజాత్య హేతు వష్టన్ధివ్వళ వైకొక్కు పాజాశ్యజ్ఞళ్ళ స్పార్క్కిల్, ఓష ధీశనాన చన్ద్రనుమ్ ఓషధిజాతియిలే ఒరువనాకేణ్డుమే. అనాల ఈశ్వరనుకు వైజాత్యమ్ ఎన్గాణ్డుకొల్లుకిఅతెన్నిల్? (౧) "భోక్తా భోగ్యం ప్రేరితారఞ్చమత్వా" ఎన్ను భోక్త్రభోగ్యజ్ఞధిక్కాట్టిల్ విజా తీయనాక శ్రుతి శొల్లుకైయాలే. అతుతాన్ ఎన్గాణ్డు శొల్లుకిఅతెన్ని ల్? స్వేతరసకల నియన్తావాకైయాలుమ్, తనకొక్కు నియన్తావై యుడైయవన్తియిలే యిరుక్కైయాలుమ్ శొల్లుకిఅతు. ఇవ్వర్థమ్ కీళే పలవిడత్తిలుమ్ శొల్లప్పట్టతు. ఇన్న స్వేతరసకలేశ్వరత్వమ్ ఇవళు క్కిల్లైయే. ఉళ్ళతు ప్రదేశేశ్వరత్వమితే.

ఇన్న ఈశ్వరత్వమ్ స్వాభావికమో? ఔపాధికమోఎన్గాల్, స్వాభావికమాకిల్, (౨) "నిర్దోషంహి సమం బ్రహ్మ" ఎన్గి - దేవాది భేదమ్ కఱ్ఱిన్గాల్ సర్వాత్మాక్కళుడైయ స్వరూపమ్ ఒరు పడిప్పట్టిరుక్కు మెన్ను ప్రమాణత్తిల్ శొల్లుకైయాలుమ్, (3) "ఈశ్వరీం సర్వభూతా నామ్" ఎన్ను-ఈశ్వరత్వమాకిఅ విశేషమ్ ఇవళుక్కుణ్డాకైయాలుమ్, ఇవళ్ ఆ త్తినజాతియై యాకమాట్టాళ్. ఔపాధికమాకిల్; అన్విడత్తిల్ ఉపాధియాకిఅతు - పత్నీభావమెన్నిట్టు, పత్న్యాస్తరజ్ఞరుక్కుమ్ ఔపా ధికేశ్వరత్వమ్ సమ్భవిక్కుమే. ఆకైయాలే ఇరణ్డుమ్ కూడాతే; ఎన్ను శొల్లప్పార్క్కిల్,

మున్దుఅముణ్ణుమ్ స్వాభావికమాకమాట్టాతు. జగత్తుక్కుమ్ ఈశ్వరర్ పలరాయ్వన్దు విళుకైయాలే, పలరుణ్డెన్న వాగ్గాకే?

(౧) శ్వేతా-౬-౭. (౨) గీ-౫-౧౯. (3) క్రీమాకృష్ణ.

న్నది, అంతులేని గొప్పతనాన్ని కలిగినది అయిన పరత్వాన్ని నారాయణుడి విషయంలో చెప్పడం సహించలేనివారు వైదికులే కాదు) అని అన్నందున అనిష్టమేకదా. అందువల్ల లక్ష్మి ప్రదేశేశ్వరి మాత్రమే.

అయినా, ఈశ్వరత్వం అనే ధర్మం, ఈశితవ్యంకంటే, అంటే, పాలింపబడే వస్తువు కంటే, తనకు ఆశ్రయమైన ఈశ్వరుని వేరు చేయలేదా! (ఈశ్వరత్వం అనే ధర్మం ఈశ్వరుని, అతనిచే పాలింపబడేవారి కంటే అతడు వేరయినవాడు అని చూపదా?) అని అంటే – వేరు చేస్తుంది, అంతే తప్ప, దానిని విజాతీయమని చూపలేదు. చూపగలిగితే, దేవతల ప్రభువులు మొదలైనవారు ఆ దేవజాతుల కంటే వేరు కావలసివస్తుందికదా. ఈ విధంగా ఈశ్వరత్వం జాత్యంతరమని (ఈశ్వరుని వేరొక వర్గానికి చెందినవాడు) అని చూపకపోతే, ఈశ్వరుడు కూడా ఆత్మవర్గంలోకి చేరినవాడు అయిపోతాడు కదా! – అని అంటే, ఈశ్వరత్వం వైజాత్యహేతువు కాదు – అని ఇంతమాత్రంతో పరమాత్మకు ఆత్మతో సాజాత్యాన్ని (ఆత్మవర్గంలో చెందినవాడని) చెప్పాలని చూస్తే, ఓషధీశుడైన చంద్రుడు ఓషధులలో ఒకటి కావలసివస్తుంది. అయితే మరి, ఈశ్వరుడు ఆత్మవర్గం కంటే వేరయినవాడు అని దేనినిబట్టి చెప్పబడుతున్నది – అని అంటే , **"భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా"** అని భోక్త అయిన జీవుడు, భోగ్యమైన అచిత్తుకంటే పరమాత్మ విజాతీయుడు అని చెప్పినందున భగవంతుడు విజాతీయుడుగా చెప్పబడుతున్నాడు. అయితే వేదం ఈమాట దేనినిబట్టి చెప్పింది? అంటే, స్వేతరసకలనియంత కనుక. అంటే, పరమాత్మ తనకంటే వేరైన అన్నిటిని నియమిస్తున్నాడు కనుక, తనను నియమించివాడెవడూ ఇంకొకడు లేనివాడు కనుక ఈ విధంగా వేదం పలికింది. ఈ విషయం ఇంతకుముందే చాలాసార్లు చెప్పబడింది. ఈ స్వేతరసకలేశ్వరత్వం అనేది లక్ష్మికి లేదు. కేవలం ప్రదేశేశ్వరత్వమే ఉన్నది.

లక్ష్మి యొక్క ప్రదేశ్వరత్వం ఔపాధికము:

ఈ ఈశ్వరత్వం స్వాభావికమా? లేక ఔపాధికమా? స్వాభావికం అయితే, **"నిర్దోషం హి సమం బ్రహ్మ"** (ఆత్మవర్గం దోషరహితమైనది. స్వరూపంలో సమానమైనది) అని దేవాది శరీర భేదాలు తొలగిపోతే ఆత్మలందరూ ఒక రూపాన్ని కలిగినవారై ఉంటారు అని ప్రమాణాలు తెలుపుతున్నాయి. **"ఈశ్వరీం**



...ం తత్వనట్లి హే, శ్రియః ప్రదేశేశ్వరత్వ స్యాపాధికత్వమ్.

(౧) "ఈశతే దేవఏకః" (౨) "శాస్తా చరాచరస్యైకః" ఇత్యాదికళిల్ "శాస్తా ఒరువనే" ఎన్నిఅ అవధారణత్తుక్కు విరోధమ్ పిఅకైక్కయాలే.

ఇని పత్నీ భావత్తాలే ఎన్నుమతు స్వీకరిక్కప్పడుకిఱతు. అప్పడిక్కు (3) "అస్యేశానా జగతో విష్ణుపత్నీ" ఎన్ఱ-విష్ణుపత్నీ యాకైయాలే జగత్తుక్కు ఈశానైయాయిరుక్కుమెన్ఱు శొల్లిఱ్ఱు. పత్నీ భావత్తాలేయాల్ పత్న్యన్తరఙ్గళుక్కుమ్ వాశత్తో వెన్నిల్, అవర్కళుక్కుమ్ ఈశ్వరత్వాకార త్తిల్ విరోధమిల్లామైయాలే ఇతు అనిష్టమన్ఱు. ఈశ్వరత్వమ్ ఔపాధికమెన్ఱు కొణ్డాలుమ్ ఈశ్వరనొరువనేయెన్ఱిఅ అవధారణత్తుక్కు విరోధమ్ పిఅవాతో వెన్నిల్, పిఅవాతు. పత్నీనియమనమ్ భర్తావినుడైయ హృదయత్తై ప్పిన్శెల్లలిరామైయాలే. పిన్శెల్లాతాకిల్ పత్నీత్వమ్ తానన్ఱియిలే యెన్ఱియమిఱ్ఱే.

అప్పడియే అనన్తగరుడాదికళ్ ఉమక్కు శయనవాహనాది భూతరాయిరుప్పర్కళెన్ఱు ఇవర్కళ్ స్తోత్రమ్ పణ్ణుకిఅ శ్రీఆళవన్దారుమ్, ఇవర్కళ్పక్కల అవర్కళుక్కు శయనవాహనాదిభావత్తిల్ ప్రసిద్ధియిల్లామైయాలే, అవ్వాకారముణ్డాకైక్కాగ (౪) "శాన్తస్తేపురుషోత్తమః" ఎన్ఱు ప్రథమత్తిలే పత్నీత్వత్తైచ్చొల్లి, అనన్తరమ్ "ఫణిపతిశ్శయ్యాసనం వాహనం వేదాత్మా వినతేశ్వరః" ఎన్ఱుతొడర్న్ద స్తోత్రమ్ పణ్ణినారిఱ్ఱే; పురుషోత్తమన్ ఉనక్కు కాన్తనాకైయాలే, అవనుక్కు శయనవాహనాది భూతరాన అనన్తగరుడాదికళ్ ఉమక్కుమ్ శయన వాహనాదిభూతర్కళా యిరుప్పర్కళెన్ఱవది.

భగవద్విషయత్తై యొట్టిన్ద అల్లాత విషయత్తిల్ ఆత్మాక్కళుక్కుణ్డాన శేషిత్వమ్ ఔపాధికమెన్ఱు నినైత్తల్ (౫) "దాసభూతాస్స్వత

(౧) శ్వేతా-౬-౯. (౨) (౩) క్రీమూక్త-
(౪) కాన్తాస్తో-౧. (౫)

సర్వభూతానామ్" (అన్ని ప్రాణులకు ఈశ్వరి) అని ఈశ్వరత్వం అనే విశేషం లక్ష్మికి కూడా ఉన్నందున ఈమె ఆత్మసజాతీయ కాదు. అంటే, ఆత్మవర్గంలోకి చేరదు. ఔపాధికమని భావించినపుడు, ఆ ఉపాధి పత్నీత్వంవల్ల ఏర్పడిందని అనాలి. ఆ పత్నీత్వం అనేది మిగిలిన పత్నులకు కూడా సంభవిస్తుంది కదా. అందువల్ల స్వాభావికమైన ఈశ్వరత్వం, ఔపాధికమైన ఈశ్వరత్వం రెండూ కుదరవు కదా? అని అంటే,

ముందుగా గమనిస్తే, ఈశ్వరత్వం స్వాభావికం కాదు. స్వాభావికం అంటే – జగత్తుకు పలువురు ఈశ్వరులు ఉండే స్థితి ఏర్పడుతుంది కనుక. పలువురు ఈశ్వరులు ఉన్నారని చెప్పలేము కదా. ఎందుకంటే, వేదం **"ఈశతే దేవ ఏకః"** (పరమాత్మ ఒక్కడే లోకాలను శాసిస్తున్నాడు) **"శాస్తా చరాచరస్యైకః"** (చరాచరాలను శాసించేవాడు ఒకడే) అని మొదలైన ప్రమాణాలలో ఈశ్వరుడు ఒక్కడే అని చెప్పబడిన అవధారణకు విరోధం వస్తుంది కనుక.

ఇక, పత్నీభావంవల్ల ఈశ్వరత్వం లక్ష్మికి ఏర్పడుతున్నది అనే ఈ విషయాన్ని గమనిద్దాం. దీనికి ప్రమాణం **"అస్యేశానా జగతో విష్ణుపత్నీ"** (ఈమె జగత్తుకు ఈశ్వరి, విష్ణువునకు పత్ని) అని ఈమె విష్ణుపత్ని కనుక జగత్తుకు ఈశ్వరిగా ఉన్నది – అని చెప్పబడింది. ఈ ఈశ్వరత్వం పత్నీభావంవల్ల వస్తే, ఈ భావం మిగిలిన పత్నులకు కూడా ఉంటుంది కనుక, వారికి కూడా ఈశ్వరత్వం వస్తుంది కదా! అని అనవచ్చు. ఈ విధమైన ఈశ్వరత్వాకారం వారికి కూడా ఉండడంలో ఏ విరోధం లేదు కనుక, ఇది అనిష్టం కాదు. ఒకవేళ ఈ ఈశ్వరత్వం ఔపాధికం అని అన్నా, ఈశ్వరుడు ఒక్కడే అనే అవధారణకు విరోధం రాదా? అంటే – రాదు, పత్ని చేసే నియమనం భర్త హృదయాన్ని అనుసరించి చేస్తుంది కనుక. ఆ విధంగా భర్తహృదయాన్ని అనుసరించి చేయకపోతే పత్నీత్వం అనేదే నిలువదు.

ఆ విధంగానే "అనంత గరుడవిష్వక్సేనాదులు నీకు శయనం, వాహనం మొదలైన రూపాలలో నిన్ను సేవిస్తారు" అని లక్ష్మిని స్తుతించే శ్రీయామునులు, లక్ష్మీదేవికి వీరంతా నేరుగా శయనం, వాహనం మొదలైనవిగా ఉండే ప్రసిద్ధి లేనందున, అటువంటి సంబంధం వారికి ఈమెతో ఉన్నదని వర్ణించడం కోసం **"కాంతస్తే పురుషోత్తమః"** (నీ భర్త పురుషోత్తముడు) అని ముందుగా ఈమె భగవంతునకు పత్నిగా ఉండే స్థితిని చెప్పి, ఆ తర్వాత **"ఫణిపతిః శయ్యాసనం**

తతస్సర్వేశ్వరత్వే, శ్రియః అసాధారణగుణ నిరూపణమ్. 10

స్సర్వే హ్యేతస్యానిః పరమా త్మనః"ఎన్ను-సర్వాత్మాక్కళుమ్ పరమాత్మావై ప్పోన్ర స్వాభావిక శేషభూతరాన్నువిశేషిత్తతు.

ఆక వైజాత్యహేతువాన వ్యాపకత్వేశ్వరత్వఙ్గళ్ ఈశ్వరన్ క్కళ్పోలే ఇవళ్ పక్కలిల్లామైయాలే ఇవళ్ ఆత్మజాత్యన్తర్భూతై యల్లాన్రె అయుక్తమ్.

ఇవళ్ ఆత్మజాత్యన్తర్భూతై యాయిరుక్కుమాకిల్ - ఆత్మాక్కళిడ్డాట్టిల్ ఇవళుక్కువాశియెన్నిన్నిల్, పత్నిత్వమ్, మాతృత్వమ్, నియన్తృత్వమ్ తుడక్కమానవిశేషఙ్గళాలే అవర్కళిడ్డాట్టిల్ అధికై యాయిరుక్కుమ్. అప్పడిక్కు పత్నీత్వాదిగుణఙ్గళ్ (౧) "విష్ణుపత్నీ" (౨) "శ్రీశ్చతే లక్ష్మీశ్చపత్న్యౌ" (3) "త్వం మాతా సర్వలోకానామ్" (౪) "అఖిలజగన్మాతరమ్"(౫)"మాతర్మైథిలి" (౬) "ఈశ్వరీం సర్వభూతానామ్" (౭) "అస్యేశానా జగతః" (౮)"మామలరాళ్ మణవాళన్" (౯) "మాతావినై పితువై తిరుమాలై" (౧౦) "తిరుమకళార్ తనిక్కేళ్వన్ పెరుమైయుడైయ పిరానార్" ఎన్ను బహుముఖమాక చొల్లప్పట్టతు.

ఇప్పడియే పత్న్యాదిగుణఙ్గళిడ్డాట్టిల్ అధికై యాయిరుక్కుమ్. అవర్కళిడ్డాట్టిల్ ఇవళుక్కు ఎత్తాలే అధిక్యమెన్నిల్; మహిషీభావమ్, అనుభావ్యమ్, అభిమతత్వమ్, భోగ్యతోత్కర్షత్వమ్, నిరపాయత్వమ్, స్వరూపనిరూపకత్వమ్, శేషిత్వాదిస్వభావమ్, ఆశ్రితాశ్రయణ నియమమ్, వ్యవసాయజనకత్వమ్, అపరాధానామపాకరణత్వమ్, ప్రా

(౧) శ్రీమత్కృమ్. (౨) భుజయమనాకృమ్. (3) వి-పు-౧-౯-౧౩౬.
(౪) శరణాగతిగద్యమ్. (౫) శ్రీవరవర్ణ-౫౦. (౬) శ్రీమాకృమ్.
(౭) శ్రీమాకృమ్- (౮) (౯) తిరువిరు-౯౫.
(౧౦) తి-వాయ్-౧-౬.౯.

వాహనం వేదాత్మా విహగేహేశ్వరః" (ఆదిశేషుడు నీకు శయ్య, ఆసనం, గరుడుడు నీకు వాహనం) అని ఆరంభించి స్తుతించారు కదా. పురుషోత్తముడు నీకు భర్త కనుక, అతనికి స్వయంగా వాహనంగా ఉండే అనంతుడు, గరుడుడు మొదలైనవారు నీకు కూడా శయనం, వాహనం మొదలైనవిగా ఉన్నారు – అని ఈ శ్లోకంలోని భావం.

లక్ష్మి యొక్క అసాధారణగుణములు:

భగవంతుడు తప్ప మిగిలిన ఆత్మలందరి విషయంలో ఉండే శేషత్వం ఔపాధికం అని తలచి కదా **"దాసభూతాః స్వతః సర్వే హ్యేత్మానః పరమాత్మనః"** అని ఆత్మలన్నీ పరమాత్మకు సహజంగానే శేషాలు అని విశేషించి చెప్పబడింది. ఈ విధంగా వైజాత్య హేతువు, అంటే, వేరే వర్గానికి చెందినవాడు భగవంతుడు అని చెప్పడానికి హేతువులైన వ్యాపకత్వ, ఈశ్వరత్వాలు – అనేవి భగవంతుని వద్ద ఉన్నట్లు ఈమె దగ్గర లేనందున, ఈమె ఆత్మజాతిలో అంతర్భవించదు – అని అనడం యుక్తం కాదు .

ఈమె ఆత్మవర్గంలో అంతర్భవించినదే అయితే, ఆత్మల కంటే ఈమెకు ఉండే అతిశయం ఏమి? అంటే, పత్నీత్వం, మాతృత్వం, నియంతృత్వం మొదలైన విశేషాలవల్ల మిగిలిన జీవుల కంటే ఈమె అధికురాలు. ఆ విధంగా ఈమెలో పత్నీత్వం మొదలైన గుణాలు ఉన్నాయి – అనే విషయాన్ని పలు ప్రమాణాలు తెలుపుతున్నాయి. **"విష్ణుపత్నీ"** (లక్ష్మి విష్ణుపత్ని), **"శ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ"** (నీకు భూదేవి, లక్ష్మీదేవి పత్నులు), **"త్వం మాతా సర్వలోకానాం"** (నీవు లోకాలన్నిటికి తల్లి) **"అఖిలజగన్మాతరమ్"** (సమస్తజగత్తుకు తల్లి), **"మాతర్మైథిలి"** (తల్లీ! మైథిలీ!), **"ఈశ్వరీం సర్వభూతానామ్"** (అన్ని లోకాలకు ఈశ్వరి), **"అస్యేశానా జగతః"** (ఈ జగత్తుకు ఈశ్వరి), **"మామలరాళ్ మణవాళన్"** (లక్ష్మికి వల్లభుడు), **"మాతావినై పితువై తిరుమాలై"** (తల్లి అయిన లక్ష్మిని, తండ్రి అయిన శ్రీయఃపతిని), **"తిరుమకళార్ తనిక్కేళ్వన్ పెరుమైయుడైయ పిరానార్"** (లక్ష్మికి వల్లభుడై ఉండే గొప్పతనాన్ని కలవాడు) అనేవి అనేకం ఉన్నాయి.



తత్వసఙ్గ్రహే, శ్రియః మహిషీత్వానురూప్యయోర్వివరణమ్.

ప్యాన్తర్భావమ్, అల్లాతమహిషీకథుక్కు ఇవళై ప్పల్ల్రి ఉణ్డానవై - అవయవభావమ్, ఛాయాభావమ్ తుడక్కమాన విశేషఙ్గళ్ ఇవ థుక్కేయుళ్ళ తొత్తాలైయాలే. అవర్కళిడ్డాట్టిల్ ఇవళ్ అధికై యాళ కుడైయిల్లై.

(౧) "దేవదేవ దివ్యమహిషీమ్" (౨) "మహిషీం మహాభుజమ్" ఎన్ను మహిషీభావమ్ ఇవథుక్కేయిత్తే ఆచార్యర్కళ్ అరుళి చ్చెయ్తతు. * "శ్రీశాభిషేకాత్ మహిషీ" ఎన్రిఅపడియే అధిరాజ్య సూచకమాన ముడిసూడుదల్. ఇవథుమ్ (౩) "ఉల్లాస పల్లవిత పాలిత సప్తలోకీ - శ్రీరఙ్గరాజ మహిషీమ్" ఎన్రిఅపడియే ఈశ్వరనుడైయ జగద్రక్షణసూకిఇ అధిరాజ్యత్తిలే అధికృతైయాయిరుక్కుమ్. (౪) "నవపల్లవాన్వవిశాలాక్ష్యా నారాయణముపాగమత్" ఎన్ను చక్రవర్తి తిరుమకన్ పిరాట్టియోడేకూడ తిరువభిషేకత్తుక్కుప్పిన్ పూర్వ రఙ్గమ్ అనుష్ఠిత్తాకెన్ను శొల్లుగైయాలే.

అప్పడియే ఆనురూప్యమ్ ఇవథుక్కేయిత్తాన్ను, (౫) "యదా తవైవోచితయా తవ శ్రియా" (౬) "భగవన్నారాణాభిమతానురూపస్వరూప రూపగుణ విభవైశ్వర్యశీలాద్యనవధికాతిశయాసఙ్ఖ్యేయ కల్యాణగుణగణామ్" ఎన్ను ఇవథుక్కుమ్ ప్రాప్యత్వమ్ శొల్లుగైయాలే. ఆనురూప్యమావతు - అనన్ స్వభావత్తుక్కొత్త స్వభావత్తైయుడైయ థాగై. అదావతు (౭) "తుల్యశీల వయోవృత్తాం తుల్యాభిజనలక్ష్మణామ్" (౮) "యవాభ్యామారహే" (౯) "యవతిశ్చిరమాదిశే" (౧౦) "ఉనక్కే ఒత్తమ్ కోలమలర్ప్పాదై కణ్ణాకియ" ఎన్రిఇవళిడ

(౧) శరణాగతిగ- (౨) స్తో-ర-శర. (౩) శ్రీనరసింహశోళ-౩.
(౪) కా-ఆదో-౬-౧. (౫) స్తో-ర-౩౨. (౬) శరణాగతిగ-
(౭) కా-సు-౧౬-౫. (౮) ఋగ్వే-అష్ట-౩-౪-౩౫.(౯)
(౧౦)తి-కాయ్-౧౦-౧౧-౬.

లక్ష్మి యొక్క మహిషిత్వం:

ఈ విధంగానే మిగిలిన దేవేరుల కంటే ఈమె అధికురాలు. ఎందువల్ల అంటే, మహిషీభావం (మహిషియై ఉండడం), అనురూప్యం (అనురూపయై ఉండడం) అభిమతతత్వం (స్వామికి ఇష్టురైలై ఉండడం), భోగ్యతలో ఉత్కర్ష, నిరపాయత్వం (విడువకుండా వెంటనే ఉండడం), స్వరూప నిరూపకత్వం (భగవానుని స్వరూపానికి నిరూపకయై ఉండడం) శేషిత్వంలో అంతర్భాగం, ఆశ్రితాశ్రయణనియమం (భగవానుని ఆశ్రయించేటపుడు ముందు లక్ష్మిని ఆశ్రయించాలనే నియమం) వ్యవసాయ జనకత్వం, అపరాధాలను చేసినవారి అపరాధాలను తొలగించడం, ప్రాప్యంలో అంతర్భాగంకావడం, ఇంతేకాక మిగిలిన దేవేరుల కంటే ఈమెకు విశేషంగా ఉండే అవయవభావం, ఛాయాభావం మొదలైన విశేషాలు ఈమెకు ఉన్నాయి కనుక వారి కంటే ఈమె అధికురాలు అని అనడంలో లోటు లేదు.

"దేవదేవదివ్య మహిషీమ్" (దేవదేవుడైన పరమాత్మకు పత్ని), మహిషీం మహాభుజమ్"(మహి షి అయిన లక్ష్మిని, గొప్ప భుజాలను కల పరమాత్మను) అని మహిషీభావం ఈమెకే ఉన్నదని పూర్వాచార్యులు అన్నారు కదా. **"కృతాభిషేకా మహిషీ"** అనే విధంగా పట్టాభిషేకంలో భర్తతో పాటు అభిషేకం చేయబడి, కిరీటాన్ని ధరించిన పత్ని మహిషి అవుతుంది. **"ఉల్లాస పల్లవితపాలిత సప్తలోకీ .. శ్రీ రంగరాజ మహిషీమ్"** (లక్ష్మీదేవి కటాక్షంవల్ల ఏడు లోకాలు మళ్ళీ తిరిగి సత్తను కలిగినవి అయ్యాయి) అనే విధంగా భగవంతుడు చేసే జగద్రక్షణ అనే ఆధిరాజ్యంలో ఈమె కూడా అన్వయిస్తుంది. **''నవ పల్లవాన్వ విశాలాక్ష్యా నారాయణముపాగమత్"** అని శ్రీరాముడు సీతాదేవితో కలసి పట్టాభిషేకానికి ముందుగా శ్రీరంగనాథుని ఆరాధించాడని చెప్పబడుతున్నది కదా

ఆ విధంగానే ఆనురూప్యం అనేది కూడా ఈమెకే ఉన్నది. **"సదా తవైవోచితయా తవ శ్రియా"** (ఎల్లప్పుడూ నీకే తగినది అయిన లక్ష్మితో) **''భగవన్నారాయణాభిమతానురూప స్వరూప రూప గుణ విభవైశ్వర్య శీలాద్యనవధికాతిశయ కళ్యాణ గుణగణామ్"** (భగవంతుడైన నారాయణనకు ఇష్టమైన, తగిన స్వరూపాన్ని, రూపాలను, గుణాలను, వైభవాన్ని, ఐశ్వర్యం, శీలం మొదలైన, అంతులేని వైభవాన్ని కలిగిన గొప్ప గుణాలను కలిగినది లక్ష్మీదేవి) అని

తత్వనిర్ణయే, శ్రియః అభిమతత్వ భోగ్యభూతత్వయోర్వివరణమ్. 33

యాయిరుకైక్క. ఇప్పడి అల్లాత మహిషికళుక్కిల్లైయే.(ఇ)"ఏవమ్భూత భూమీ నీళానాయక" ఎన్నుఅతిదేశముణ్డాకైయాలే.

అభిమతత్వమావతు - భర్తావానవనై తన్వశమాక్కిక్కొళ్వతైయుమ్ అవనుక్కు ఉప్పాయమ్బడి ఇవనియళాయిరుకైక్క. (ఆ) "చకర్థయస్యాభవనం భుజాన్తరమ్" ఎన్నుం - ఉన్ తిరుమార్బై యావతొరుత్తిక్కుమవిడమాక వ్యణ్ణినాయెన్నుం ఇవళైప్పోల్ ఇవిత ఆళవన్దార్ అరుళిచ్చెయ్తతు. (3)కాచాన్యాస్త్వామృతే దేవి నర్వయజ్ఞ మయం వపుః। అధ్యాస్తే దేవదేవస్య యోగిచిన్త్యం గదాభృతః" ఎన్నుం - శఙ్ఖచక్రగదాపాణియాయ్, చతుర్భుజనాయ్, సర్వాభరణ భూషితనాయ్, సౌన్దర్యాదికల్యాణగుణోపేతనాయ్,, అతిమనోహరనాయ్, సర్వఫలప్రదనాయ్,ముక్తప్రాప్యనాయ్,యోగనిష్ఠరాలుమ్ ఆరాధ్యమాన దేవనుమైయవిగ్రహత్తై ఉన్నుడైయశ్రీయవేయు ఎవళ్ కూడామల్ మిరిక్కుమవరెన్ను శ్రీపరాశరభగవానుమ్ శొన్నానిజే.

భోగ్యతోత్కర్షమైయావతు - సర్వాత్మాక్కళుక్కుమ్ ప్రాప్యనాన సర్వేశ్వరనుక్కు ముట్పడ నిరతిశయభోగ్య భూతైయాయిరుకైక్క. అప్పడిక్కు (ళ) "స్వవైశ్వరూప్యేణ" ఇత్యాదికళిలొల్లుకిఱపడియే ఈశ్వరనుమైయ స్వరూపరూప గుణాదికళాలే సర్వకాలముమ్ అవన్ అనుభవియానిన్రాలుమ్ పిన్నుమయమ్ అపూర్వమాన విస్మయత్తైయుణ్డాక్కుమెన్నుమ్, (ఋ) "భోగోపోద్ఘాత శోభిచంభకిత భగవద్వైశ్వరూప్యానుభావా" ఎన్నుం - అవన్ స్వరూపగుణాదికళాలుణ్డాన అనుభవత్తైయుమైయ తన్ననుభవత్తాలే అనాయాసమాక చ్చిఱన్దిత్తు కొణ్డుమెన్నుమ్, (ఌ) "లక్ష్మీస్వయంవర సనాధితయాపన్నశీసౌన్దర్య

(ఇ) శరణాగతిగద్య. (ఆ) స్తో-ర-33. (3) వి-పు-ఇ-ద-ఇ౩.
(ళ) స్తో-ర-3౨. (ఋ) క్రీగీతరత్న-ళ. (ఌ)

ఈమెకు కూడా ప్రాప్యత్వం చెప్పబడింది కదా. ఆనురూప్యం అంటే – భగవంతుని స్వభావానికి తగిన స్వభావాన్ని కలిగినదై ఉండడం. అది ఏ విధంగా అంటే, **"తుల్య శీలవయోవృత్తాం తుల్యాభిజనలక్షణామ్"** (సమానమైన శీలాన్ని, వయస్సును, ప్రవర్తనను కలిగినది, సమానమైన వంశంలో పుట్టినది, లక్షణాలను కలిగినది), **"యువా కుమారః"** (యవ్వనం ప్రారంభంలో ఉన్నవాడు, కౌమారదశను దాటినవాడు), **"యువతిశ్చ కుమారిణీ"** యువతీ దశ ఆరంభంలో ఉన్నది, కుమారి దశలో చివరిలో ఉన్నది), **"ఉనక్కు ఏఱ్ఱుమ్ కోల మలర్ పావైక్కు అన్బా"** (నీకు తగిన లక్ష్మీదేవికి వల్లభుడా!) – అనే విధంగా ఉండడం. ఇటువంటి స్థితి మిగిలిన పత్నులకు లేదు **"ఏవంభూత భూమీ నీళా నాయక"** (ఈ విధంగా లక్ష్మీదేవితో సమానంగా ఉండే భూదేవికి, నీలాదేవికి నాయకుడా) అని అతిదేశం (ఆరోపించి) చెప్పబడింది కదా.

లక్ష్మి యొక్క అభిమతత్వం, భోగ్యత్వం:

అభిమతత్వం అంటే – భర్తను తన వశం చేసుకోవడంతో పాటు, అతనికి తానుమిక్కిలి ప్రియంగా ఉండడం. **"చకర్థ యస్యా భవనం భుజాంతరమ్"** అని అంటూ యామునులు "నీ వక్షఃస్థలాన్ని లక్ష్మీదేవికి నివాసంగా చేశావు" అని లక్ష్మీదేవిని ఉద్దేశించి కదా స్తోత్రరత్నంలో పలికారు. **"కా చాన్యా త్వామృతే దేవి! నర్వయజ్ఞమయం వపుః, అధ్యాస్తే దేవదేవన్య యోగిచింత్యం గదాభృతః"** (శంఖం, చక్రం, గదలను ధరించినది, చతుర్భుజాలను కలిగినది, అన్ని ఆభరణాలతో అలంకరింపబడినది, సౌందర్యం మొదలైన కళ్యాణగుణాలతో కూడినది, చాలా అందమైనది, అన్ని ఫలాలను ఇవ్వగలిగినది, భక్తులకు ప్రాప్యమై యోగులకు కూడా ఆరాధ్యమైన భగవానుని రూపంలో నీవు తప్ప వేరే ఎవరు ఏ సందేహం లేకుండా పాదాలను మోపగలరు?) అని పరాశర భగవానుడు పలికారు కదా.

భోగ్యతలో ఉత్కర్ష అంటే – ఆత్మలన్నిటికీ ప్రాప్యుడైన భగవంతునకు కూడా నిరతిశయభోగ్యయై, అంటే, అంతు లేకుండా భోగ్యయై ఉండడం. **"స్వవైశ్వరూప్యేణ"** అని మొదలైన శ్లోకాలలో చెప్పబడిన రీతిలో భగవంతుడు తన స్వరూప రూప గుణాలతో ఈమెను నిత్యం అనుభవించినా, ఇంకా అనుభవించని



అపూర్వమైన ఆశ్చర్యాలను ఎన్నిటినో ఈమె కలిగిస్తుంది – అని అర్థం. **"భోగోపోద్ఘాతకేళీచులకిత భగవత్ వైశ్య రూప్యానుభావా"** అని భగవంతుని స్వరూప గుణాదులవల్ల కలిగిన అనుభవాలను అన్నిటిని తన అనుభవవేళలో అనాయాసంగా పుడిసిలిలో తాగినట్టు గ్రహిస్తుంది–అని, **"లక్ష్మీస్వయంవరసనాథిత యౌవనశ్రీసౌందర్యసంపదవలిప్త మిహాలిహీయ"** – లక్ష్మి పాలసముద్రంనుండి స్వయంగానే అవతరించి నా మెడలో స్వయంవర మాలికను అలంకరించినందున నా యౌవనసంపద, సౌందర్య సంపద అంతా సార్థకమైంది – అని భగవంతుడు గర్వాన్ని పొందుతాడు అని, "పిత్తర్ పనిమలర్ మేల్ పావైక్కు" (చల్లని తామర పువ్వులో ఉండే లక్ష్మికి వల్లభుడు) అని **"అల్లిమలర్ పోకమయక్కుక్కళ్ ఆకియుమ్ నిఱ్ఱుమమ్మాన్"** అని ఈ విషయం పలుచోట్ల చెప్పబడింది కదా.

లక్ష్మి యొక్క నిరపాయత్వము, స్వరూపనిరూపకత్వము:

నిరపాయత్వం అంటే – భగవంతుడు ఉండే చోట అంతా తాను కూడా ఉండడం. **"యథా సర్వగతో విష్ణుః తథైవేయం ద్విజోత్తమ"** (ద్విజోత్తమా! ఏ విధంగా విష్ణువు అంతటా ఉన్నాడో ఆవిధంగా లక్ష్మి అతనిరూపాలతో అంతటా ఉన్నది, **"భాగైర్యథా జగత్స్వామీ"** అని ఆరంభించి ఈ విషయం శ్రీవిష్ణుపురాణంలో చెప్పబడింది. ఆ విధంగానే **"శాంతానంతమహా విభూతి పరమం యద్బ్రహ్మ రూపం హరేః ... గాఢోపగూఢాని తే"** (భగవంతునకు తన దివ్యాత్మ స్వరూపం కంటే మంగళ విగ్రహం చాలా ప్రియమైనది) అని, (దివ్యాత్మ స్వరూపం కంటే ఇష్టమైనది, మూర్తం బ్రహ్మ అనే పేరు కలిగినది అయిన దివ్యమంగళ విగ్రహం మొదలైన భగవంతుని నానావిధాలైన రూపాలను అన్నిటినీ అతనికి అనురూపమైన ఆయా రూపాలను స్వీకరిస్తూ, అన్ని కాలాలలో లక్ష్మి ఆలింగనం చేసుకుంటుంది – అని చెప్పబడింది కదా.

స్వరూపనిరూపకత్వం అంటే – సాధారణలైన ధర్మాలనుబట్టి ఈ వస్తువు ఏది? – అని సందేహించినప్పుడు, "ఇది ఈ వస్తువు" అని నిర్ధారణ చేసే ధర్మం స్వరూపనిరూకధర్మం. అంటే, హేయగుణాలకు ప్రతిభటమై, సమస్త కళ్యాణ గుణాలను సహజంగా కలిగినదై, సర్వ కారణమై, సర్వవిసజాతీయమై, అంటే, లోకంలో ఉండే అన్ని జాతుల కంటే వేరయినదై, బ్రహ్మ శబ్దంచేత చెప్పబడే వస్తువు ఏది? – అని

తత్వనిర్ణయః, శ్రియఃశేషిత్వాఽన్తర్భావాది వివరణమ్. ౨౫

శేషిత్వాన్తర్భావమావహతు - (౧) "మమనాథయదస్తియో స్స్వయం సకలంతద్ధితవైవమాధవ" ఎన్న- రానేతేనుమ్ ఒనువనేయాకి లుమ్, ఎన్నుడైనై ఏనేను మొన్నే.కూకిలుమ్, ఇనైయుడైయ లక్ష్మీ వల్లభనానవనుకోక- శేవమెన్దుమ్, (౨) "తిరుమాలై నాను మునక్కు- ప్పుగవడియేన్" ఎన్దుమ్ అభియుక్తర్ శొన్నాకిజే. ఆకనస్వరూపత్తై చ్చొల్లుకిఱ ప్రణవత్తిలుమ్ మిథునశేషమెన్పతాల్ తెరివిక్కప్పట్టతు.

ఆశ్రితాశ్రయణనియమమావహతు-ఇవరై ఆశ్రయిత్తే అవనై ఆశ్ర యిక్కవేణుమెనిఱ నియమమ్. అప్పడిక్కు ఆచార్యర్కళ్, (3)"భగవ న్నారాయణాభిమత-అనన్యశరణశ్శరణమహంప్రపద్యే" (౪) "శ్రీమ న్నారాయణ-అనన్యశరణస్తవాచారవిన్దయుగళం శరణమహం ప్రప ద్యే"ఎన్దుమ్,(౫)"అలర్ మేల్ మన్గై యురై మార్బా-తిరువేఙ్గడత్తానే- అడిక్కీళ్ అమర్న్దుపుకున్దేనే"ఎన్దుమ్ ఇవరైమున్దుఱ ఆశ్రయిత్తు పిన్నైఎ ఆశ్రయిత్తార్కళ్.

(౬) "నిత్యకైఙ్కర్య ప్రాప్త్యపేక్షయా-అవిరతాస్తుమే" ఎన్ఱు ప్రార్థిక్క, "అస్తుతే" ఎన్ఱ-ఉనక్కు ఉగన్దాకవేణ్డుమెన్ఱు ఇనిత్ తానే యరుళిచ్చెయ్కైయాలే వ్యవసాయజనకమైన్ఱినిడమున్ నన్ఱిత వన్నమ్.

అపరాధానా మపాకరణత్వమావహతు - అపరాధిగళై ప్పొఱుప్పిత్తు చ్చేర్విప్పతై. ఇవ్వర్థమ్ (౭) "తవైవ త్వత్ప్రీయాన్ జనని పరి పూర్ణాగని జనే హితప్రాప్తోవృత్యా భవతిచ కిఞ్చిత్కలుషశీలే, కిమే తన్నిర్దోషకిఞ్చన జగతీతి త్వముచితై రుపాయైర్విస్మర్య స్వజనయని

(౧) ప్రోక్త-౫౬ (౨) తి-పల్లా-౧౦ (3) శరణాగతిగ-
(౪) శరణాగతిగ- (౫) తి-చాయ్-౩-గద్య-౧౦. (౬) శరణాగతిగ-
(౭) స్తోత్రరత్న-౫౬.

సందేహిస్తే, "శ్రియఃపతియే సర్వేశ్వరుడు" అని నిరూపించే ధర్మమే స్వరూప నిరూపక ధర్మం. ఈ విషయం **"శ్రియఃపతిఃనిఖిలహేయప్రత్యనీకఃనిఖిలహేయప్రత్యనీకః"** (శ్రియఃపతి అన్ని దోషాలకు దూరమైన వాడు) అని, "తిరుమాలై యల్లదు తెయ్వమెన్ఱేత్తేన్" (శ్రియఃపతిని తప్ప ఇంకొకరిని దైవమని కొలువను) అని ఆళ్వారులు, ఆచార్యులు అన్నారు కదా.

లక్ష్మి యొక్క శేషిత్వాంతర్భావము:

శేషిత్వంలో అంతర్భవించడం అంటే – **"మమ నాథ! యదస్తి యోఽస్మ్యహం సకలం తద్ధి తవైవ మాధవ!"** (నా స్వామీ! నావి అనేవి ఏమి ఉన్నాయో, నేను ఎటువంటి వాడనై ఉన్నానో, అవి అన్నీ నీ సొత్తు) అని, తమ ఆత్మ, ఆత్మీయాలు అన్నీ లక్ష్మీవల్లభునకు శేషం అని, **"తిరుమాలే! నానుమ్ ఉనక్కు పఴవడియేన్"** (లక్ష్మీపతీ! నీకు నేను అనాదిగా శేషం) అని జ్ఞానాధికులు చెప్పారు కదా. ఆత్మస్వరూపాన్ని తెలిపే ప్రణవంలో కూడా ఆత్మ దివ్యమిథునానికి శేషమని కదా చెప్పబడింది.

ఆశ్రితాశ్రయణ నియమం అంటే–లక్ష్మిని ఆశ్రయించిన తరువాతే భగవంతుని ఆశ్రయించాలి–అనే నియమం. ఈ విషయాన్ని పూర్వాచార్యులు, అళ్వార్లు **"భగవన్నారాయణాభిమత....శరణమహం ప్రపద్యే"** (భగవన్నారాయణుకు అభిమతమైన లక్ష్మీదేవి నేను శరణు పొందుతున్నాను) అని, **"శ్రీమన్నారాయణ తవ చరణారవిందయుగళం శరణ మహం ప్రపద్యే"** (శ్రీమన్నారాయణా! నీ చరణారవిందాలలో నేను శరణం పొందుతున్నాను) అని, **"అలర్ మేల్మంగై ఉరై మార్బా...తిరువేఙ్గడత్తానే...అడిక్కీళ్ అమర్న్దు పుకున్దేనే"** (పద్మావతిని వక్షఃస్థలంలో కలవాడా! వేంకటాచలపతీ! ఈ పాదాల కింద చేరి ఆశ్రయించాను) అని లక్ష్మిని ముందుగా ఆశ్రయించి ఆ తర్వాత భగవంతుని ఆశ్రయించారు.

"నిత్యకైఙ్కర్యప్రాప్త్యపేక్షయా అవిరతా అస్తు మే" (భగవానునకు సదా నేను కైంకర్యం చేయాలి అనే ఆశ నాకు ఎల్లప్పుడూ ఉండాలి) శ్రీరామానుజులు ప్రార్థించగా, దానికి సమాధానంగా **"అస్తు తే"** (మీకు అది ఆవిధంగానే కలుగుతుంది") అని శ్రీరంగనాయకి సమాధానం చెప్పినందున, ఈమె శరణాగతి విషయంలో జీవునకు నమ్మకాన్ని కలిగిస్తుంది – అనే విషయం బాగా తెలుస్తున్నది.

జీవుల అపరాధాలను తొలగించడం అంటే – భగవంతుడు వారి

-౩౬ తత్త్వనిర్ణయే, శ్రియః ప్రాప్యాన్తర్భావాది వివరణమ్.

మాతా తదసినః" ఎన్ను-ఈశ్వరన్ ఇవనపరాధఙ్గళైక్కణ్డు హితకూప క్తాలే శీతియరుగ, ఇరువెక్? "జగత్తిల్ నిర్దోషరాయిరుప్పార్ ఆక" ఎన్ను ఉచితమాన ఉపాయఙ్గళాలే మఅప్పిత్తు చ్చేరవిడువైయాలే ఎన్నైయుక్కు మాతావాకా నిన్రాయెన్ను అభియుక్తర్ శొన్నారిజే.

ప్రాప్యాన్తర్భావమ్-ఇవరుక్కు యళ్ళతెన్ను మిడర్దోర్ల, (౧) "తయా సహాసీన మనన్తభోగిని" (౨) "ప్రహర్షయిష్యామి' ఎన్ను అనన్తభోగత్తిలే అవళోడేకూడియిరుక్కిఱ ఉన్నై ఉగప్పిప్పేనాక వేణుమెన్ఱుమ్, (3) "శ్రియాసార్ధమ్" ఎన్ఱుమ్, (౪) "అడిమైశెయ్వార్ తిరుమాలుక్కే" ఎన్ఱుమ్, (౫) "ఏఱు తిరువుడైయాన్ ఇన్ను వన్దివై కొళ్ళుళ్" ఎన్ఱుమ్ (౬) "కోలమలర్ప్పావైక్కు-ఎన్నై ప్పెఱ్ఱనిప్పోక్కువనో" ఎన్ఱుమ్ పలవిడఙ్గళిలుమ్ అపేక్షిత్తార్కళిజే.

(౭) "దేవిత్వామను నీళయా సహ మహీదేవ్యస్సహస్రం తథా యాభిస్త్వం స్తనబాహు దృష్టి భిరివ స్వాభిః ప్రియం శ్లాఘసే" ఎన్ను-"అక్షమతైనై త్తన్ తియముళై త్తడమ్ తుడక్కమాన అవయవఙ్గళాలే ఉగప్పిక్కుమాపోలే, ఆళ్వాత నాయ్చ్చిమార్కళాలుమ్ ఉగప్పియా నిన్రాయ్" ఎన్ను శొల్లుగైయాలే అవయవత్వమ్ శొల్లిర్ర్ధు.

(౮) "లక్ష్మీం విహారరసికామివ రాజహంసీం ఛాయామివాభ్యుదయినీమవనీంచ తస్యాః" ఎన్ఱుమ్, (౯) "శ్రియమపి విహారస్థీం రాజహంసీ మివాస్మిన్ప్రతిఫలన మివాస్యాం పశ్య విశ్వంభరాఞ్చ" ఎన్ఱుమ్-లక్ష్మీక్కు భూమి ఛాయాభూతైయాయుమ్ ప్రతిఫలన భూతైయాయు మిరుక్కుమ్ పిన్ను శొల్లుగైయాలే ఛాయాభావమ్ శొల్లిర్ర్ధు.

(౧) ప్రో-ర-౩౯ (౨) ప్రో-ర-౪౬. (3) వాయు-పు-
(౪) తి-వాయ్-౬-౫-౧౧. (౫) వా-తి-ద్-౬. (౬) తి-వాయ్-౧౦-౧౦ ౩.
(౭) శ్రీసనగర్భ-౫౩. (౮) ర-స్త-౧-౬౪. (౯)

అపరాధాలను క్షమించేటట్లు చేయడమే. ఈ విషయం **"పితేవ త్వత్ ప్రేయాన్ జనని! పరిపూర్ణగసి జనే హితప్రోతో వృత్యా భవతి చ కదాచిత్ కలుషధీఃకిమేతత్? నిర్దోషః కః ఇహ జగతీతి త్వముచితైఃఉపాయైఃవిస్మార్య స్వజనయసి మాతా తదసి నః"** అని భగవంతుడు జీవుని అపరాధాలను చూచి బుద్ధితో కోపించినప్పుడు నీవు "ఇదేమి? ఈ లోకంలో దోషం లేనివారు ఎవరైనా ఉన్నారా?" అని తగిన ఉపాయాలతో ఆ కోపాన్ని మరపించి జీవుని అతడు అనుగ్రహించేటట్లు చేస్తున్నందున మాకు నువ్వే తల్లివి అవుతున్నావు – అని పరాశర భట్టర్ పలికారు కదా.

లక్ష్మి యొక్క ప్రాప్యాంతర్భావము:

ప్రాప్యాంతర్భాగం ఈమెకు ఉన్నదనే విషయం తెలిసేటట్లు **"తయా సహాసీనమనంతభోగిని.. ప్రహర్షయిష్యామి"** అని అనంతభోగంలో, అంటే, ఆదిశేషశయనంలో లక్ష్మితో కలిసి ఉండే నిన్ను సంతోషపెట్టివాడను కావాలి – అని, "శ్రియా సార్ధమ్" (లక్ష్మితో పాటుగా ఉండే పరమాత్మకు నిత్యులు, ముక్తులు సేవ చేస్తారు) అని, **"అడిమై శెయ్ వార్ తిరుమాలుక్కే"** (లక్ష్మీపతికే సేవ చేస్తాను) అని, **"ఏఱు తిరువుడైయాన్ ఇన్ను వన్దివై కొళ్ళుళ్"** (లక్ష్మీపతి నా కైంకర్యాలను స్వీకరిస్తాడా!) అని, **"కోలమలర్ పావైక్కు అన్నా..ఉన్నై ప్పెఱ్ఱనిప్పోక్కువనో"** (లక్ష్మి కి వల్లభుడవైన స్వామీ! నేను నిన్ను పొందగలనా!) అని పలుచోట్ల ప్రార్థించారు కదా.

"దేవి!త్వా మనునీళయా సహ మహీదేవ్య స్సహస్రం తథా యాభిస్త్వం స్తనబాహుదృష్టిభిరివ స్వాభిఃప్రియం శ్లాఘసే" అని పరాశరభట్టర్ పలికిన రీతిలో తన వక్షఃస్థలం మొదలైన అవయవాలతో భగవానుని లక్ష్మి ఆనందింప జేసినట్లు, మిగిలిన పత్నులచేత కూడా నీవు ఆనందింపజేయబడుతున్నావు – అని అన్నందున లక్ష్మికి మిగిలిన పత్నులు అవయవభూతలు అని చెప్పబడింది.

**"లక్ష్మీం విహారరసికామివ రాజహంసీం ఛాయామివాభ్యుదయినీమవనీం చ తస్యాఃనీమవనీం చ తస్యాఃనీమవనీం చ తస్యాఃన

తత్వసఙ్గ్రహే, శ్రియఃి ఆత్మవైజాత్యశఙ్కా నిరాకరణమ్. ౩౭

ఇప్పడికిక్కు ఇన్నుమ్ నిరూపిత్తాల్ ఉత్కర్షహేతుక్కళ్ అనన్తఙ్గళా యిరుక్కుమ్.

యాత్తొరువడి సర్వేశ్వరనుక్కేసర్వస్మాత్పరత్వమ్ అసాధారణమాయిరుక్కిఱతు, అప్పడియే ఇవళుక్కుమ్ ఇన్నుం గుణఙ్గళ్ అసాధారణఙ్గళాయిరుక్కుమ్. ఇత్తై నిరూపిత్తిత్తే (౧) "దేవతిర్యఙ్మనుష్యేషు పున్నామా భగవాన్ హరిః। స్త్రీనామ్నీ శ్రీశ్చ విజ్ఞేయా నానయోర్విద్యతే పరమ్" ఎన్ఱ - శ్రీపరాశరభగవాన్ శొన్నాన్. స్వాధీనవస్తుక్కళై శరీరమాకవుడైయ నాళైయాలే సర్వస్మాత్పరత్వముమ్, అన్నై శరీరఙ్గళ్ తోఱుమ్ అవనుక్కనురూపమాన శరీరత్తైయుడైయళాయ్ కొణ్డు భోగ్యత్తైయాల్ వన్ద వైలక్షణ్యముమ్. ఇరువర్క్కుమ్ మొళియ వేణ్డుమవర్క్కుమ్ మిగ్గైయెన్ఱవడి. ఆగైయాలే పత్నీత్వన్తరిఙ్గిఱక్కాట్టిల్ హితై యెన్నక్కుమ్ వైయిగ్గై.

పత్నీత్వమ్ తొడక్కమాన విశేషమ్ ఇవళుక్కుమ్ నాళైయాలే సమస్వరూపరాన ఆత్మాక్కళోడు సజాతీయైయాక మాట్టాళెన్ఱిల్; ఏతేనుమొరు విశేషఙ్గళైకొణ్డు వైజాత్యమ్ కొళ్ళప్పార్క్కిల్, శయనవాహనాది విశేషమడియాక అనన్త గరుడాదికళుక్కు, శుద్ధి అశుద్ధి పాశ్చాత్యశుద్ధియెన్ఱివ విశేషఙ్గళడియాక నిత్య బద్ధ ముక్తర్క్కుమ్ అనాత్మత్వమ్ వరుమాగైయాలే ఇన్నవిశేషఙ్గళ్ వైజాత్య హేతువాకమాట్టాతు.

ఇవ్విశేషఙ్గళుణ్డాయిరుక్క ఆత్మాక్కళ్ సమస్వరూపరెన్ఱు సొన్నిల్, నిష్కృష్ట స్వరూపత్తిల్, వైషమ్యమిల్లామైయాలుమ్, ఇవ్వైషమ్యఙ్గళ్ విగ్రహవిశేష ప్రయుక్తఙ్గళాగైయాలుమ్, ప్రకృతి సంశ్లేష విశ్లేషప్రయుక్తఙ్గళాయ్ వరుకిఱతాగైయాల్ ఒరు విరోధముమిల్లై.

(౧) వి-పు-౧-౯-౩౫.

చ" (శ్రీరంగనాథుడనే సరస్సులో విహరించే రాజహంసవలె శ్రీరంగనాయకి ఉన్నది. ఆమె ప్రతిబింబంవలె భూదేవి ఉన్నది) అని భూదేవి లక్ష్మికి నీడవంటిది అని, ప్రతిబింబంవంటిది అని చెప్పినందున భూదేవియొక్క ఛాయాభావం చెప్పబడింది.

ఈ విధంగా ఇంకా నిరూపిస్తే లక్ష్మిలో ఉండే ఉత్కర్ష హేతువులు చాలా ఉంటాయి.

ఏవిధంగా భగవంతునికే అందరికంటే గొప్పవాడై ఉండడం అనేది అసాధారణలక్షణమో, ఆ విధంగానే ఈమెకు కూడా ఈ గుణాలు అసాధారణాలు కదా. దీనిని భావించికదా శ్రీపరాశర భగవానుడు **"దేవతిర్యఙ్మనుష్యేషు పున్నామా భగవాన్ హరిః, స్త్రీనామ్నీ శ్రీశ్చ విజ్ఞేయా నానయోర్విద్యతే వరమ్"** (మానవులలో, దేవతలలో తిర్యక్కులలో పురుషుని పేరును కలవారు భగవానుని రూపాలు, స్త్రీనామం కలిగినవారు లక్ష్మీ రూపాలు అని తెలియాలి) అన్నాడు కదా. స్వాధీన వస్తువులను శరీరంగా కలిగినవాడు కనుక అందరికంటే పరుడై ఉండే స్థితి కలిగి ఉన్నందున, ఆ విధంగానే, భగవంతుని ఆయా రూపాలకు తగినట్లు అనురూపమైన రూపాలను లక్ష్మి కలిగిఉన్నందున కలిగిన వైలక్షణ్యం అనేవి భగవానునకు, లక్ష్మికి తప్ప వేరే ఎవరికీ లేవు – అని భావం. అందువల్లనే ఈమె భగవానునకు మిక్కిలి పత్నులందరికంటే హితమైనది అని అనడం ఏ లోటు లేదు.

లక్ష్మి ఆత్మ సజాతీయమైననూ, విలక్షణమైనది:

పత్నీత్వం మొదలైన విశేషాలు ఈమెకు ఉన్నందున, సమానమైన స్వరూపం కల మిగిలిన ఆత్మలతో ఈమె సజాతీయ కాదు కదా – అని అంటే, ఏదైనా ఒక విశేషాన్ని ఆధారంగా చేసుకొని ఈమె వేరే వర్గానికి చెందినది అని చెప్పాలని చూస్తే, శయనం, వాహనం మొదలైన రూపాలలో భగవంతునకు సేవ చేస్తున్నందున అనంత గరుడాదులకు, శుద్ధి, అశుద్ధి తరువాత కలిగే శుద్ధి విశేషాల మూలంగా నిత్యులు, బద్ధులు, ముక్తులకు అనాత్మత్వం, అనగా, ఆత్మ కాకుండా పోవడం అనే స్థితి కలుగుతున్నందున, ఈ విశేషాలు, అంటే, లక్ష్మికి చెప్పిన విశేషాలు, వైజాత్య కారణాలు కావు.

ఈ విశేషాలు ఉన్నా ఆత్మలు సమ స్వరూపాన్ని కలిగినవి అని ఏ విధంగా అంటారు – అని అంటే, ఆత్మల నిష్కృష్టమైన స్వరూపంలో వైషమ్యం ఏమీ లేనందున,

ఈ వైషమ్యాలు ఆయా రూపాలలో ఉండే విశేషాలను బట్టి వచ్చినవి గనుక, ప్రకృతి సంశ్లేష విశ్లేషాలు అనే వీటివల్ల వచ్చేవి కనుక ఏ విరోధం లేదు.

అందువల్ల పాంచభౌతికమైనా ముత్యపుచిప్ప కంటే వెండి వేరుగా ఉన్నట్లు, ధాతువు అయినా ఇనుప గుండు కంటే బంగారం విలక్షణంగా ఉండేటట్లు, తేజోరూపంగా ఉన్నా నక్షత్రాల కంటే సూర్యుడు విలక్షణంగా ఉండేటట్లు, భోగ్యకోటిలో చేరినా ప్రకృతిప్రాకృతాల కంటే అప్రాకృతం అనేది విలక్షణంగా ఉండేటట్లు, ఆత్మలలో బద్ధులకంటే ముక్తులు విలక్షణంగా ఉండేటట్లు, ఈమె కూడా ఆత్మవర్గంలోకి చేరినది, అంటే ఆత్మ సజాతీయ అయినా మూడు విధాలైన ఆత్మల కంటే విలక్షణంగా ఉంటుంది .

అప్రమాణములైన ఇతరవాదములు అనాదరణీయములు:

వాస్తవం ఈ విధంగా ఉండగా, దీనిని అనాదరించి, ఈమె భగవంతునితో సమానం అని, భగవంతుడు–ఈమె ఒకటే అని, ఈశ్వరుని కంటే అధికంగా ఉంటుందని, అతనికి పత్నిగా ఉండే ఆకారం తన ఇచ్ఛవల్ల ఏర్పడుతుందని – ఈ విధంగా ఉండే అర్థాలను ఏ ప్రమాణం లేకపోయినా, సంప్రదాయానికి అనుకూలం కాకపోయినా, కొందరు రహస్యంగా ఉపదేశించి జగత్తును మోసగిస్తున్నారు. సకల చేతనాచేతనాల కంటే విలక్షణమై, సకల జగత్తుకు ఒకే కారణమై, తనతో సమానమైన, లేదా, మించిన వస్తువు అనేది వేరొకటి లేనిదై, **'నారాయణ'** శబ్దంచేత చెప్పబడే పరబ్రహ్మమే సకలవేదాంతాలలో తెలియబడుతున్నది – అని బ్రహ్మమీమాంసకులు సూత్రాలతో, న్యాయాలతో నిర్ణయించారు. వేదవేత్తలు, గొప్పవారైన వారి అభిప్రాయాన్ని అనుసరించేవారైన మన పూర్వాచార్యులు పైన చెప్పబడిన విరుద్ధవాదాలను అంగీకరించరు కనుక, మనం కూడా వాటిని ఆదరించము.

గ్రంథ నిగమనము:

భోగవస్తువుయొక్క పరిమాణం ఏ విధంగా ఉంటుంది – అంటే, దానికి మూడు పరిమాణాలు ఉన్నాయి. అందులో త్రసరేణురూపమైన ఇంద్రియాలు

తత్వసంగ్రహే, తత్త్వత్రయోద్ధరణమ్.

యత్రళ్ అణుపరిమాణద్రవ్యాయిరుక్కుమ్, భూమి పర్వతమ్ మొదలైనవై మహత్పరిమాణద్రవ్యాయిరుక్కుమ్, కాలమ్ పరమమహత్పరిమాణమాయిరుక్కుమ్.

ఇత్ భోగ్యవస్తు-జ్ఞేయత్తైక్ కూపమాయ్ అనియత పరిమాణమాయిరుక్కుమ్ భోక్తా - జ్ఞాతృత్తైక్ కూపమాయ్ అణుపరిమాణమాయిరుక్కుమ్. నియన్తా-నియన్తృత్తైక కూపనాయ్ విభుపరిమాణనాయిరుక్కుమ్. ఇప్పడి మూన్ను తత్వత్తిన్నుడైయవుమ్ స్వరూపస్వభావత్తిల్ ప్రమాణత్తోడ్ పొరున్నుమాక చొల్లప్పట్టతు. ఇవైయాలే సకల ప్రమాణసిద్ధమాన వస్తుక్కళ్ మూన్ఱిలుమ్ అడక్కమాగుమ్.

యేన ప్రదర్శితం లక్ష్మ్యాః స్వరూపం తత్వసంగ్రహే।
అభయప్రదరాజస్య పుత్రమస్మద్గురుం భజే॥

నాయనారాచ్చాన్పిళ్ళై అరుళిచ్చెయ్త
తత్వసంగ్రహమ్ ముట్రిట్రు.

నాయనారాచ్చాన్పిళ్ళై తిరువడిగళే శరణమ్.

అణుపరిమాణాలు. భూమి, పర్వతం మొదలైనవి మహత్పరిమాణాలు. కాలం పరమ మహత్ పరిమాణం.

ఈ విధంగా భోగ్యవస్తువు జ్ఞేయత (తెలియబడేది) అనే రూపాన్ని మాత్రం కలిగినది. అది అనియతపరిమాణాన్ని కలిగినదై ఉంటుంది. భోక్త అనేవాడు జ్ఞాత అనే రూపాన్ని మాత్రం కలిగినవాడై, అణు పరిమాణాన్ని కలవాడై ఉంటాడు. నియంత అనే ఈశ్వరుడు నియమించడాన్ని స్వరూపంగా కలవాడై, విభువై ఉంటాడు. ఈ విధంగా ఉండే ఈ మూడు తత్వాల యొక్క స్వరూపస్వభావాలు ప్రమాణాలకు, న్యాయాలకు తగినట్లు నిర్ణయించి చెప్పబడింది. అందువల్ల సకలప్రమాణ సిద్ధమైన వస్తువులు అన్నీ ఈ మూడు వర్గాలలో చేరిపోతాయి.

యేన ప్రదర్శితం లక్ష్మ్యాః
స్వరూపం తత్వసంగ్రహే,
అభయప్రదరాజస్య
పుత్రమస్మద్గురుం భజే.

లక్ష్మీస్వరూపాన్ని తత్వసంగ్రహం అనే గ్రంథంలో చక్కగా నిరూపించినవారు, అభయప్రదరాజులనే పేరు గల పెరియవాచ్చాన్‌పిళ్ళై కుమారులు, మాకు ఆచార్యులైన నాయనారాచ్చాన్ పిళ్ళైను సేవిస్తాను.

నాయనారాచ్చాన్ పిళ్ళై కటాక్షించిన తత్వ సంగ్రహమ్ సంపూర్ణము

నాయనారాచ్చాన్ పిళ్ళై తిరువడిగళే శరణం